శ్రీరస్తు　　　　　　　　　　　　　　　　　శుభమస్తు

శ్రీ హనుమత్ పఞ్చరత్నమ్

- భావార్థముతో -

జగద్గురు శ్రీ ఆదిశంకరాచార్య విరచితం



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

శ్రీ హనుమత్ పఞ్చరత్నమ్

01. వీతాఖిల విషయేచ్ఛం జాతానన్దాశ్రు పులకమత్యచ్ఛమ్।
సీతాపతి దూతాద్యం వాతాత్మజమద్య భావయే హృద్యమ్॥

అన్ని ఇంద్రియ విషయమువాంఛలను త్యజించినవాడు, ఆనందాతిశయముచే ఉత్పన్నమైన ఆనందభాష్పములనూ, నిక్కబొడుచుకున్న రోమములునూ కలవాడు, అతి నిర్మలమైనవాడు, సీతాపతి దూతలలో ప్రథముడు, సుందరుడు అయిన వాయుపుత్రుని మనస్సున స్మరించెదను.

02. తరుణారుణ ముఖకమలం కరుణారసపూర పూరితాపాఙ్గమ్।
సఞ్జీవనమాశాసే మఞ్జుల మహిమాన మఞ్జనా భాగ్యమ్॥

కొత్తగా వికసించిన ఎఱ్ఱని ముఖకమలము గలవాడు, కరుణారస స్రవంతితో నిండిన కటాక్షము గలవాడు, మంజులమైన మహిమాన్వితుడు అయిన అంజనాపుత్రుని నాకెప్పుడూ చక్కని జీవితము ప్రసాదించువానిగా భావిస్తున్నాను.

03. శమ్బరవైరి శరాతిగం అమ్బుజదళ విపుల లోచనోదారమ్।
కమ్బుగల మనిలదిష్టమ్ బిమ్బ జ్వలితోష్ఠ మేక మవలమ్బే॥

మన్మథబాణముల నతిక్రమించినవాడు, విశాలమైన పద్మలోచనములతో ఉదారముగా కనబడువాడు, శంఖమువంటి కంఠము కలవాడు, దొండపండు వంటి మెరిసే అధరోష్టము కలవాడు, వాయుదేవుని పూర్వ పుణ్యఫలముగా కలిగినవాడును అగు ఆంజనేయుని శరణుజొచ్చియున్నాను.

04. దూరీకృత సీతార్తిః ప్రకటీకృత రామవైభవ స్ఫూర్తిః।
దారిత దశముఖ కీర్తిః పురతో మను భాతు హనుమతో మూర్తిః॥

సీతాదేవి దుఃఖమును తొలగించి, శ్రీరాముని వైభవమును అన్నిటా చాటి, రావణుని కీర్తిని నశింపజేసిన ఆ హనుమంతుని దివ్యరూపము నా ముందు ప్రత్యక్షమగుగాక!

05. వానర నికరాధ్యక్షం దానవకుల కుముద రవికర సదృశమ్।
దీన జనావన దీక్షం పవన తపః పాకపుఞ్జ మద్రాక్షమ్॥


వానరసేనకు ప్రభువు, రాక్షసులనెడి కలువలను బాధించు సూర్యకిరణముల వంటివాడు, దీనులను రక్షించు దీక్ష కలవాడు, వాయుదేవుని తపఃఫలము అయిన ఆంజనేయుని జూడగల్గితిని.

06. ఏతత్ పవన సుతస్య స్తోత్రం యః పఠతి పఞ్చరత్నాఖ్యమ్।
చిరమిహ నిఖిలాన్ భోగాన్ భుక్త్వా శ్రీరామ భక్తి భాగ్భవతి
(భక్తిమాన్ భవతిః)॥

ఈ హనుమాన్ పంచరత్నమును ఎవరు పఠించునో వారు చిరకాలము ఈ లోకములో భోగభాగ్యములను అనుభవించి తుదకు ఆంజనేయునివలె శ్రీరామభక్తులు కాగలరు.

-- ఇతి శ్రీ శంకరాచార్యవిరచిత హనుమత్ పంచరత్నస్తవమ్ సమాప్తమ్ --

-=-=-


(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)